సాక్షి
శుక్రవారం I జూన్ I 9 I 2017
Portal Updates:
www.sakshieducation.com
→ Admission Schedule for IITs, NITs, IIITs and GFTIs by JoSAA
→ 150 Executive Trainee Posts at Nuclear Power Corporation
→ South Indian Bank: Probationary Officer Online Exam Call Letter
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# 'భారత అశాంతి పిత' అని ఎవరిని పేర్కొంటారు?

## మాదిరి ప్రశ్నలు

**1.** ఒక కోడ్ భాషలో **PRINT**ను **QTLQY**గా రాస్తే, అదే కోడ్ భాషలో **FOCUS**ను ఏ విధంగా రాస్తారు?
1) SUCOF  2) GPDVT
3) GQFYX  4) GQDVT

**2.** కింది వాటిలో బాలురు, బాలికలు, విద్యార్థులను సూచించే చిత్రం ఏది?



1)  2)  3)  4)

**3.** ఒక వ్యక్తి పడమర దిశలో **12** కి.మీ ప్రయాణించి, ఎడమవైపు తిరిగి **10** కి.మీ. ప్రయాణించాడు. మళ్లీ ఎడమవైపు తిరిగి **60** కి.మీ. ప్రయాణించాడు. చివరగా మరోసారి ఎడమవైపు **30** కి.మీ. ప్రయాణిస్తే అతను తన ప్రారంభ స్థలం నుంచి ఏ దిశలో ఎంత దూరంలో ఉన్నాడు?
1) ఈశాన్యం, 52 కి.మీ.
2) నైరుతి, 52 కి.మీ.
3) ఉత్తరం, 20 కి.మీ.
4) దక్షిణం, 36 కి.మీ.

**4.** కింది సిరీస్‌లో **7** కంటే ముందు **9** ఉంటూ, **7** తర్వాత **5** లేకుండా ఎన్ని **7**లు ఉన్నాయి?
**4 7 6 9 7 9 5 4 2 9 7 8 6 9 7 5 4 9 7 6 1 5**
1) 4  2) 3  3) 2  4) 1

**5.** ఎనిమిది మంది మిత్రులు **A, B, C, D, E, F, G, H**లు ఒక వృత్తాకార బల్ల చుట్టూ కింద పేర్కొన్న విధంగా కూర్చున్నారు.
A ఎదురుగా B, D ఎదురుగా F లు కూర్చున్నారు. Aకు కుడివైపున G కూర్చున్నారు. G, Hల మధ్య D కూర్చున్నారు. A పక్కన E కూర్చోలేదు. అయితే Bకి కుడివైపు మూడో స్థానంలో కూర్చున్నదెవరు?
1) A  2) D  3) C  4) G

**6.** **23, 42, 58, 16, 31**ల అంక మాధ్యమం ఎంత?
1) 170  2) 96  3) 37  4) 34

**7.** కింది పట్టికను పరిశీలించి, తర్వాత ప్రశ్నకు సమాధానం కనుగొనండి.

| పట్టణం | జనాభా లక్షల్లో | అక్షరాస్యత శాతం |
|---|---|---|
| A | 20 | 60 |
| B | 24 | 65 |
| C | 15 | 58 |
| D | 22 | 70 |
| E | 40 | 55 |

పట్టణంA, పట్టణం Bలలో అక్షరాస్యుల మధ్య వ్యత్యాసాన్ని కనుక్కోండి.
1) 5 లక్షలు  2) 10 లక్షలు
3) 15 లక్షలు  4) 20 లక్షలు

**8.** **A, B** ఇద్దరు సోదరులు, **C, D** అక్కాచెల్లెళ్లు. **A** కూతురు **C** అయితే **D**కు **B** ఏమవుతాడు?
1) సోదరుడు  2) కొడుకు
3) మామ  4) పెదనాన్న/బాబాయి

**9.** కింది సిరీస్‌లో సరికానిది ఏది?
**4, 10, 33, 136, 685, 4226, 28819**
1) 28819  2) 4226
3) 136  4) 33

**10.** కింది వాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.
1) ముంబై  2) కొచ్చిన్
3) కాండ్లా  4) మైసూర్

**11.** **5000** జనాభా ఉన్న ఒక పట్టణంలో వివిధ ఆదాయ వర్గాలు కింద పేర్కొన్న పై చిత్రంలో ఇచ్చారు.




I. ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు
II. ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు
III. కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు
IV. స్వయం ఉపాధి ఉన్నవారు
V. నిరుద్యోగులు
కార్పొరేట్ సంస్థలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య ఎంత?
1) 250  2) 350
3) 500  4) 750

**12.** **ABC6, EFG18, JKL33, PQR51, ____?**
1) TUV63  2) UVW66
3) WXY72  4) XYZ75

**13.** భూమి : సూర్యుడు : : చంద్రుడు : ____
1) భూమి  2) గ్రహం
3) నక్షత్రం  4) ఉపగ్రహం

**14.** **18, 24, 36, 9, 78, 59, 8**ల వ్యాప్తి ఎంత?
1) 12  2) 68  3) 70  4) 86

**15.** ఏదైనా ఒక శతాబ్దం చివరి రోజు కింది వాటిలో ఏది కావొచ్చు?
1) శనివారం  2) శుక్రవారం
3) గురువారం  4) మంగళవారం

**16.** 'మూల శంకర' అనేది ఏ ప్రముఖ సంఘ సంస్కర్త అసలు పేరు?
1) దయానంద సరస్వతి
2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస
4) దాదొబా పాండురంగ

**17.** వివిధ సంస్థలు, వాటి స్థాపకులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
**జాబితా – I**
i) సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ
ii) సేవా సమితి
iii) సోషల్ సర్వీస్ లీగ్
iv) పునా సేవా సదన్
v) సేవా సమితి బాయ్ స్కౌట్స్ అసోసియేషన్
**జాబితా – II**
a) గోపాలకృష్ణ గోఖలే
b) హెచ్.ఎన్. కుంజు
c) ఎన్.ఎం. జోషి
d) శ్రీమతి రమాబాయి రనడే
e) శ్రీరామ్ బాజ్‌పాయ్
1) i-c, ii-e, iii-b, iv-a, v-d
2) i-a, ii-b, iii-c, iv-d, v-e
3) i-e, ii-a, iii-d, iv-c, v-b
4) i-d, ii-e, iii-a, iv-b, v-c

## జనరల్ స్టడీస్ ప్రత్యేకం

**18.** బాల్య వివాహ నిరోధ చట్టానికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని 1929లో రూపొందించారు
2) దీన్ని 'శారదా చట్టం' అని కూడా పిలుస్తారు
3) ఈ చట్టాన్ని కేంద్ర శాసనసభలో రామ్‌సాహెబ్ హర్ బిలాస్ శారద ప్రవేశపెట్టారు
4) పైవన్నీ సరైనవే

**19.** బ్రిటిషర్లకు వ్యతిరేకంగా **1824-29** మధ్య జరిగిన కిట్టూరు తిరుగుబాటు నాయకత్వం వహించిన వారెవరు?
1) చెన్నమ్మ  2) రావ్ బారామల్
3) చిత్తూర్ సింగ్  4) నరేంద్ర సాయి

**20.** **1572-76** మధ్య పాట్నా యుద్ధం ఏ ప్రాంతం కేంద్రంగా జరిగింది?
1) పంజాబ్  2) ఉత్తరప్రదేశ్
3) బెంగాల్  4) డెక్కన్

**21.** భారతీయులను చైతన్యవంతులను చేసిన ఇల్బర్ట్ బిల్లు వివాదం ఏ వైశ్రాయ్ కాలంలో జరిగింది?
1) లార్డ్ మింటో  2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ కర్జన్  4) లార్డ్ డల్హౌసీ

**22.** కింది వాటిలో మితవాదుల లక్ష్యం కానిది?
1) ఐసీఎస్ పరీక్షలు ఇంగ్లండ్, భారత్‌లో ఒకేసారి నిర్వహించాలి
2) రక్షణ వ్యయం తగ్గించాలి
3) న్యాయశాఖను కార్యనిర్వాహక శాఖ నుంచి వేరు చేయాలి
4) సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలి

**23.** 'భారత అశాంతి పిత' అని ఎవరిని పేర్కొంటారు?
1) బాలగంగాధర తిలక్
2) లాలా లజపతిరాయ్
3) మోతీలాల్ నెహ్రూ
4) వల్లభభాయ్ పటేల్

**24.** మితవాదుల విధానాలను 'న్యూ లాంప్స్ ఫర్ ఓల్డ్' అనే శీర్షిక పేరుతో విమర్శించిన వారెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) వి.డి. సావర్కర్  3) అరవింద ఘోష్
4) రాస్ బిహారీ బోస్

**25.** భారత జాతీయ కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య లక్నో ఒప్పందం ఎప్పుడు జరిగింది?
1) 1916  2) 1917
3) 1920  4) 1929

**26.** కేంద్రంలో ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టిన భారత ప్రభుత్వ చట్టం - **1919**కు మరోపేరు?
1) మింటో–మార్లే సంస్కరణలు
2) రెగ్యులేటింగ్ చట్టం
3) ఇండియన్ కౌన్సిల్స్ చట్టం
4) మాంటేగ్–ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు

**27.** **1942**లో భారత జాతీయ సైన్యాన్ని స్థాపించిన వారెవరు?
1) సుభాష్ చంద్రబోస్
2) కెప్టెన్ మోహన్ సింగ్
3) రాస్ బిహార్ బోస్  4) మదన్‌లాల్

**28.** **1902**లో కలకత్తా అనుశీలన సమితిని ఎవరు స్థాపించారు?
1) ప్రమోద్ మిత్తర్
2) జితేంద్రనాథ్ బెనర్జీ
3) బరీంద్రనాథ్ ఘోష్
4) పై వారందరూ

**29.** **1920**లో 'సహాయ నిరాకరణ వ్యతిరేక సంఘం'ను స్థాపించిన పారిశ్రామిక వేత్త?
1) పురుషోత్తమదాస్ ఠాకూర్‌దాస్
2) జమన్‌లాల్ బజాజ్
3) సెతల్వాద్  4) పైవారందరూ

**30.** దేశ విభజనకు కాంగ్రెస్ అంగీకరించడం వల్ల **1946**లో ముస్లింలీగ్ ఏ తేదీని 'ప్రత్యక్ష చర్యా దినోత్సవం'గా ప్రకటించింది?
1) ఆగస్టు 16  2) జూలై 30
3) జూన్ 10  4) అక్టోబర్ 3

**31.** మనదేశంలో పరిపాలన వ్యవస్థపై న్యాయ శాఖ ఏ విధంగా నియంత్రణ కలిగి ఉంటుంది?
ఎ) న్యాయ సమీక్ష
బి) ప్రభుత్వంపై దావా వేయడం
సి) సమన్యాయ పాలన
1) ఎ, బి  2) బి, సి
3) సి, ఎ  4) ఎ, బి, సి

**32.** ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, నమ్మకం, ఆరాధన విషయాల్లో దేన్ని సాధించాలని రాజ్యాంగ ప్రవేశిక పేర్కొంటోంది?
1) న్యాయం  2) సమానత్వం
3) స్వేచ్ఛ  4) పైవన్నీ

**33.** భారత రాజ్యాంగంలో ఆర్టికల్ **21** లో పేర్కొన్న జీవించే హక్కుకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) కార్య నిర్వాహక శాఖపై ఆంక్షలు విధిస్తుంది
2) శాసన నిర్మాణ శాఖపై ఆంక్షలు విధిస్తుంది
3) కార్య నిర్వాహక, శాసన నిర్మాణ శాఖలపై ఆంక్షలు విధిస్తుంది
4) ప్రభుత్వ రంగాలు మూడింటిపై ఆంక్షలు విధిస్తుంది

**34.** ప్రధానమంత్రి నేతృత్వంలో మంత్రిమండలి సలహాను రాష్ట్రపతి..?
ఎ) పాటించవచ్చు  బి) తిరస్కరించవచ్చు
సి) పునఃపరిశీలనకు పంపొచ్చు
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, సి  4) ఎ, బి, సి

**35.** సుపరిపాలనలో అంతర్భాగంగా మన దేశంలో 'సిటిజన్ చార్టర్'ను ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1991  2) 1993
3) 1995  4) 1997

**36.** మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ **(MKSS)** కృషి ఫలితంగా రూపొందించిన చట్టం ఏది?
1) విద్యాహక్కు చట్టం –2009
2) సమాచార హక్కు చట్టం – 2005
3) విపత్తు నిర్వహణ చట్టం –2005
4) నిర్భయ చట్టం – 2013

**37.** ఆంధ్రప్రదేశ్‌లో లోకాయుక్త ఏ తేదీన అమల్లోకి వచ్చింది?
1) 1981 నవంబర్ 1
2) 1983 నవంబర్ 1
3) 1985 నవంబర్ 1
4) 1987 నవంబర్ 1

**38.** **20**వ జాతీయ ఇ–గవర్నెన్స్ సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) హైదరాబాద్  2) న్యూఢిల్లీ
3) బెంగళూరు  4) విశాఖపట్నం

**39.** కింది వాటిలో వేటిని అమలు పరచడం ద్వారా సుపరిపాలన సాధించవచ్చు?
1) రాజ్యాంగ ప్రవేశిక
2) ప్రాథమిక హక్కులు
3) ఆదేశిక సూత్రాలు  4) పైవన్నీ

**40.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్' ఏ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2011 డిసెంబర్ 3
2) 2012 డిసెంబర్ 3
3) 2011 అక్టోబర్ 2
4) 2012 అక్టోబర్ 2

**41.** **101**వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జీఎస్టీకి రాజ్యాంగ బద్ధత కల్పిస్తూ జీఎస్టీ కౌన్సిల్‌ను ఏ ఆర్టికల్‌లో పొందుపర్చారు?
1) 246 (A)  2) 249 (A)
3) 269 (A)  4) 279 (A)

**42.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిన క్రీడా విధానాన్ని ఏయే సంవత్సరాల మధ్య అమలు చేస్తున్నారు?
1) 2015-20  2) 2016-21
3) 2017-22  4) 2018-23

**43.** కేంద్ర కేబినేట్ కమిటీలకు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ఇవి రాజ్యాంగేతర సంస్థలు
బి) 2014లో నరేంద్రమోదీ ప్రభుత్వం 6 కేబినేట్ కమిటీలను ఏర్పాటు చేసింది
సి) ఈ కమిటీల్లోని సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు
1) ఎ, బి  2) బి, సి
3) సి, ఎ  4) ఎ, బి, సి

**44.** వివిధ అంశాలకు చెందిన జాతీయ విధానాలు, వాటిని ప్రకటించిన సంవత్సరాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) మొదటి జాతీయ ఆరోగ్య విధానం –1983
2) మొదటి జాతీయ బాలల విధానం – 1974
3) జాతీయ విద్యావిధానం – 1986
4) జాతీయ యువజన విధానం– 1990

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 3 | 3) 1 | 4) 2 | 5) 3 |
| 6) 4 | 7) 2 | 8) 4 | 9) 2 | 10) 4 |
| 11) 4 | 12) 3 | 13) 1 | 14) 3 | 15) 2 |
| 16) 1 | 17) 2 | 18) 4 | 19) 1 | 20) 3 |
| 21) 2 | 22) 4 | 23) 1 | 24) 3 | 25) 1 |
| 26) 4 | 27) 2 | 28) 4 | 29) 4 | 30) 1 |
| 31) 1 | 32) 3 | 33) 3 | 34) 3 | 35) 4 |
| 36) 2 | 37) 2 | 38) 4 | 39) 4 | 40) 2 |
| 41) 4 | 42) 3 | 43) 1 | 44) 4 | |

– జి. పుష్పలత (హిస్టరీ),
– కె.మల్లేశం (పాలిటీ),
– బి. రవిపాల్ రెడ్డి (రీజనింగ్)